

సిద్ధిపేట సంగారెడ్డి మెదక్
మంగళవారం 03-3-2026
పేజీలు : 08

# భక్తి మార్గమే శాంతికి మార్గం

- మహామండలేశ్వర సిద్ధేశ్వరానందగిరి
- వైభవంగా కొనసాగుతున్న రథయాత్ర
- ఆకట్టుకున్న మహిళల, కోలాటాలు

2 లో..

జహీరాబాద్,మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్): రాయికోడ్/న్యాల్ కల్ భక్తి మార్గము మనసుకు ప్రశాంతతను ఇచ్చే పవిత్రమైన మార్గమని, దైవస్మరణ, దైవ జపం, ధ్యానం వంటి ఆధ్యాత్మిక ఆచరణలు మనలోని ఆందోళనలను తగ్గించి మనశ్శాంతిని కలిగిస్తాయని, భక్తి మార్గంలో నడిచే వారు ద్వేషం, అహంకారం దూరం చేసుకొని ప్రేమ, సహనం,

5 లో..

## శ్రీ శ్రీ మల్లన్న కళ్యాణం

# కమనీయం..

-కన్నుల పండుగగా భ్రమరాంబ సాహిత మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు



కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 02 : శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు సోమవారం కమనీయంగా కన్నుల పండువగా జరిగాయి. మండలంలోని పైతర గ్రామంలో కొలువుదీరిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవ వేడుకలు మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో శివపార్వతుల కళ్యాణం గ్రామస్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ వేడుకలకు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హాజరై లక్ష పుష్పార్చన, శివునికి పాలాభిషేకం, హోమం నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ముందుగా శివపార్వతులను హనుమాన్ మందిరం నుంచి కళ్యాణ వేదిక పైకి డప్పు చప్పుల్ల మధ్య ఎదుర్కోలుగా తీసుకువచ్చి కళ్యాణ

మిగతా 2లో...

## ఫారెస్టు అధికారుల నిర్లక్ష్యం

# అడ్డగోలుగా అనుమతులు

- అనుమతులు ఓచోట అయితే కోత మరోచోట- పర్యావరణాన్ని హతం చేసే వ్యాపారం



# మనోహరాబాద్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ప్రీతి రెడ్డి

**- కార్యదర్శుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సంతోష్**



**మనోహరాబాద్, మార్చ్ 02 ( ప్రజా జ్యోతి ):** మనోహరాబాద్ మండల ఎంపీడీవో గా బాధ్యతలు సోమవారం, మండల పరిషత్ కార్యాలయంలో ప్రీతి రెడ్డి బాధ్యతలు చేపట్టారు. జిల్లా కార్యదర్శుల ఫోరం అధ్యక్షులు సంతోష్, సంఘం కార్యదర్శులతో కలిపి నూతన ఎంపీడీవో ప్రీతి రెడ్డికి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ జిల్లా నార్సింగ్ నుంచి బదిలీపై వచ్చిన మనోహరాబాద్ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారని జిల్లా కార్యదర్శిల ఫోరం అధ్యక్షులు సంతోష్,లిపారు.

# గాయపడ్డ జింక చికిత్స పొందుతూ మృతి

**- జీడిపల్లి గ్రామ శివారులో కుక్కల దాడిలో గాయపడ్డ జింక**

**- మానవత్వంతో గ్రామ ప్రజలు ప్రథమ చికిత్స చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగింత**



**మనోహరాబాద్, మార్చ్ 02 ( ప్రజా జ్యోతి):** కుక్కలదాడిలో గాయపడ్డ జింకను గుర్తించిన జీడిపల్లి,గ్రామస్థులు ప్రథమ చికిత్స అందించి మానవత్వం చాటుకున్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లి పొలాల్లో కుక్కల దాడిలో గాయపడ్డ జింకను ను చూసిన కొందరు గ్రామస్తులు నీరు తాపి ప్రథమ చికిత్స చేసి ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. చికిత్స నిమిత్తం తూప్రాన్ పశు వైద్యశాలకు తీసుకెళ్లిన అనంతరం చికిత్స పొందుతూ జింక మృతి చెందినట్లు ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. జింకకు అంత్యక్రియలు జరిపి సమాధి చేసినట్లు సూచించారు.

# అనంతసాగర్ లో ఎంఐఎం జెండా ఆవిష్కరణ

**బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకటే-ఎంఐఎం పార్టీ ఏరియా కన్వీనర్ గౌస్పాషా**




**కొండాపూర్ ప్రజా జ్యోతి:** ముస్లింల ప్రస్తావన వస్తే బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ఒకటేనని ఎంఐఎం పార్టీ ఏరియా కన్వీనర్ గౌస్పాషా అన్నారు. సోమవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్లో ముస్లిం మైనార్టీ యువకులను ఎంఐఎం కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించి అనంతరం పార్టీ జెండాను ఏరియా కన్వీనర్ గౌస్పాషా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌస్పాషా మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు ముస్లింలకు చేసిందేమి లేదన్నారు. ప్రజా సమస్యలపై ఎంఐఎం పార్టీ ఉద్యమిస్తుందన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వాల మెడలు వంచేది ఎంఐఎం పార్టీ అని పేర్కోన్నారు. ఇరాన్పై దాడులను తీవ్రంగా ఎంఐఎం పార్టీ ఖండిస్తుందన్నారు. ఇరాన్ సుప్రీం లీడర్ అయెదుల్లా అలీ ఖమేనీ మృతి చెందడం బాధకరమన్నారు. కొండాపూర్ మండలంలో ఎంఐఎంపార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా తాబ్రేష్, ప్రధాన కార్యదర్శి హర్షద్, అనంతసాగర్ గ్రామ అధ్యక్షుడు అజీమోద్దీన్, వైస్ ప్రసిడెంట్ మహమూద్, గ్రామ నాయకులు అఫ్రోజ్ సిరాజ్ షోయబ్ అక్తర్, మహబూబ్లీ, సమీరుద్దీన్, అమేర్, ముజీబ్, మహమ్మద్, అజ్మత్లున్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో 'అధిక లాభాలు'

**- ఉంద్యానవన శాఖ అధికారులు**



**నర్సాపూర్ (ప్రజజ్యోతి):** సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆయిల్ పామ్ సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యానవన శాఖ అధికారులు తెలిపారు. సోమవారం నర్సాపూర్ మండలానికి చెందిన రైతులకు సిద్దిపేట జిల్లా నంగనూరు మండలం నర్మేట్ట గ్రామంలో క్షేత్రస్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలోని రైతు భాగ్యలక్ష్మికి చెందిన ఐదేళ్ల వయసున్న ఆయిల్ పామ్ తోటను రైతులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాటిన నాలుగో ఏడాది నుంచే పంట కోతకు వస్తుందని, ప్రస్తుతం ప్రతి నెలా 8 నుంచి 10 టన్నుల దిగుబడి వస్తోందని వివరించారు. ఖర్చులు పోను నెలకు 20 నుండి 25 వేల వరకు ఆదాయం లభిస్తోందని తోటి రైతులకు వివరించారు. **నూనె తయారీపై అవగాహన:** అనంతరం అదే గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించిన రైతులు, గెలల నుంచి నూనెను వేరు చేసే ప్రాసెసింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి సంతోష్, ఏఈఓ మోహన్, టెక్నికల్ పర్సన్ అజయ్, రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిరియాల చంద్రశేఖర్, నర్సాపూర్ మండల రైతులు పాల్గొన్నారు.



# సమ్మెలోకి విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు



సంగారెడ్డి:రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1600 వందల మంది కార్మికులు విద్యుత్ మీటర్ల రీడింగ్ విభాగంలో కార్మికులకు పని చేస్తున్నారని, కార్మికులు ప్రతి ఇంటికి ప్రతి నెల రెండవ తేదీ నుండి వెళ్లి విద్యుత్ మీటర్ బిల్లులు వినియోగదారుడికి అందిస్తారని, ఇందుకు సంబంధించి ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా విధులు నిర్వహిస్తుంటారని ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్ల బ్రహ్మం అన్నారు. సోమవారం సమ్మెలో భాగంగా హైదరాబాద్ లోని మింట్ కాంపౌండ్ కార్యాలయం వద్ద ధర్నాకు బయలుదేరిన సదాశివపేట్ సబ్ డివిజన్ విద్యుత్ మీటర్ రీడర్ కార్మికులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో ప్రతినెల 7వ తేదీ నుండి 16వ తేదీ వరకు విద్యుత్ మీటర్ బిల్లింగ్ చేసేందుకు అవకాశం ఉండేదని కానీ కొత్త నిబంధన ప్రకారం ప్రతి నెల ఒకటో తేదీ నుండి ఆరవ తేదీ వరకు మీటర్ రీడింగ్ పూర్తి చేయాలని కొత్తగా నిబంధనలు ప్రవేశపెట్టిన విద్యుత్ శాఖ అన్నారు. దీంతో పని ఒత్తిడి పెరుగుతోందని సదరు కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు యాజమాన్య ద్వారా 30 రోజుల పనిదినాలు కల్పించాలని, విద్యుత్ సబ్ స్టేషన్ లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, కార్మికులు డిమాండ్ చేస్తూ సంబంధిత అధికారులకు సమ్మె నోటీసు ఇచ్చినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దోబమకొండ సునీల్ కుమార్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్ల బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి గడ్డం చిరంజీవి, సంయుక్త ప్రకటనలో తెలిపారు.

# కాళేశ్వరం సాక్షిగా.. కాసుల వేట

**- మహమ్మదాబాద్, చిప్పల్తుర్తి వద్ద ఇసుక దందా**

**- ప్యాకేజీ 18, 19 ప్రాంతాల్లో మాఫియా రాజ్యం**



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** కాళేశ్వరం ప్రాజెక్టు పనుల ముసుగులో అక్రమార్కులు ఇసుక మాఫియాకు తెరలేపారు. నర్సాపూర్ మండలంలోని మహమ్మదాబాద్, చెప్పల్తుర్తి గ్రామ సరిహద్దుల్లోని కాళేశ్వరం ప్యాకేజీ 18, 19 పరిసర ప్రాంతాల్లో ఇసుక దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతోంది. అధికారులు అటువైపు రారనే ధీమా అక్రమార్కులకు వరంగా మారింది. **కృత్రిమంగా ఫిల్టర్లు.. జేబులు నింపుకుంటున్న అక్రమార్కులు:** నిబంధనలకు విరుద్ధంగా రోజుకు రెండు నుంచి మూడు ట్రిప్పుల వరకు ఇసుకను కృత్రిమంగా ఫిల్టర్ చేస్తూ యథేచ్ఛగా తరలిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు అందాల్సిన ఆదాయానికి గండి కొడుతూ, అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారు. రోజులు గడుస్తున్న కొద్దీ ఈ దందా మరింత మితిమీరిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

# కడ్పల్ పిట్లం హైదరాబాద్ బస్సులను తిరిగి పున ప్రారంభించాలి: కడ్పల్ సర్పంచ్

**సిర్గాపూర్ మార్చి 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ ఇంతక ముందు నడిచే కడ్పల్ - పిట్లం బస్సును మరియు కడ్పల్ - హైదరాబాద్ బస్సులను తిరిగి పున ప్రారంభించాలని ఇంతక ముందు ఉన్న సమయపాలన పాటించాలని ప్రజలకు, ప్రయాణికులకు చాలా ఇబ్బంది కరంగా మారిందని గ్రామ సర్పంచ్ మల్లగారి విమల విట్టల్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన నారాయణఖేడ్ ఆర్టీసీ డిఎంను కలిసి వినతి పత్రం అందించారు.

## తాసిల్దార్ అశోక్ జన్మదిన వేడుకలు

**తాసిల్దార్ సేవలకు ప్రశంసలు శాలువాలతో సత్కారం**



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
కొండాపూర్ మండలం తహసిల్దార్ అశోక్ జన్మదిన వేడుకలను కార్యాలయంలో మండల ప్రజా జ్యోతి రిపోర్టర్ శేఖర్ నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా బహుమతి అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ శేఖర్ మాట్లాడుతూతహసిల్దార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి భూ సమస్యలను సత్వర పరిష్కారం చేస్తూ, పెండింగ్ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తున్నారని కొనియాడారు. రైతులతో, ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమై రెవెన్యూ సమస్యల పరిష్కారంలో చురుకుగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తి మార్గమే శాంతికి మార్గం

**- మహామండలేశ్వర సిద్దేశ్వరానందగిరి**

**- వైభవంగా కొనసాగుతున్న రథయాత్ర**

**- ఆకట్టుకున్న మహిళల, కోలాటాలు**

**జహీరాబాద్,మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్):**
రాయికోడ్/న్యాల్ కల్ భక్తి మార్గము మనసుకు ప్రశాంతతను ఇచ్చే పవిత్రమైన మార్గమని, దైవస్మరణ, దైవ జపం, ధ్యానం వంటి ఆధ్యాత్మిక ఆచరణలు మనలోని ఆందోళనలను తగ్గించి మనశ్శాంతిని కలిగిస్తాయని, భక్తి మార్గంలో నడిచే వారు ద్వేషం, అహంకారం దూరం చేసుకొని ప్రేమ, సహనం, క్షమ వంటి గుణాలను పెంపొందించు కుంటారు. అందుకే భక్తి మార్గమే నిజమైన శాంతి మార్గమని బర్దిపూర్ దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి మహామండలేశ్వర సిద్దేశ్వరా నందగిరి మహారాజ్, ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్ పేర్కొన్నారు. శ్రీ దత్తగిరి మహారాజ్ వారి 47వ వార్షిక అమరతిథి సందర్భంగా నిర్వహిస్తున్న 37వ పాదయాత్ర--పల్లకి సేవ రథయాత్ర 5వ రోజు సోమవారం ఉదయం 6 గంటలకు మహాబత్ పూర్ నుంచి రాయికోడ్ క్రాస్ రోడ్, శంశోద్దిన్ పూర్, న్యాల్ కల్, మిర్జాపూర్, ముంగి, రుక్మా పూర్ గ్రామాల మీదుగా రాత్రికి హద్నూర్ దత్తగిరి ఆశ్రమానికి చేరుకుంది. మధ్యాహ్నం ముంగి ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భక్తులు విరామం నిర్వహించారు. సాయంత్రం 4 గంటల 30 నిమిషాలకు ముంగి ఆశ్రమం నుంచి బయలుదేరి రుక్మాపూర్ మీదుగా హద్నూర్ చేరుకుంది. గ్రామంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు నిండు కలశాలతో భజన సంకీర్తనలతో ఘనంగా స్వాగతం పలికారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హద్నూర్, రాయికోడ్ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. న్యాల్ కల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది భక్తులకు ప్రథమ చికిత్స మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూజశ్రీ నందిని మాత, విశ్వగిరి మహారాజ్, రాజశేఖర్ గౌడ్, విట్టల్, రవి, రామ్ రెడ్డి, మల్లయ్య, ఎం. రాజ్‌కుమార్, బి. విజయ్‌కుమార్, విట్టల్ రెడ్డి, గోపాల్ రెడ్డి, సంగారెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## గొల్లపల్లి లో మహిళా సమాఖ్య భవనాల శంకుస్థాపన



**కొండాపూర్ ప్రజా జ్యోతి :**
గొల్లపల్లి గ్రామంలో మహిళా సమాఖ్య భవనాల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించరూ. గ్రామ అభివృద్ధికి మరో ముందడుగుగా ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘ సభ్యులు, యువకుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ ప్రియాంక నర్సింలు, వార్డు సభ్యులు బంటు సత్యనారాయణ, గొల్ల శ్రీకాంత్, గోసుల శ్రీకాంత్, మన్నే ఎల్లయ్య, వన్నె రామయ్య, కొత్తగడి నవనీత వీరారెడ్డి, కుమ్మెర శ్రీకాంత్ గౌడ్, అన్వర్ పాషా తదితరులు హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు మాజీ ఎంపీటీసీ నర్సింహారెడ్డి పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు, సంఘాల బలోపేతానికి ఈ భవనాలు దోహదపడతాయని తెలిపారు. గ్రామ పెద్దలు పాతూరు వెంకట్ రెడ్డి, లోక రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామా గౌడ్, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళా సంఘం సభ్యులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. మహిళా సమాఖ్య భవనాల నిర్మాణంతో గ్రామంలో మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం లభించనుంది.

## స్వంత నిధులతో 11 ఎల్ ఈడి బల్బులు ఏర్పాటు

**12వ వార్డు లో వెలుగులు -11 ఎల్ ఈడి లు పెట్టించిన**

**వార్డు సభ్యులు గడ్డం హేమలత యాదగిరి**





**కొల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 02 :**
చీకటి నుండి వార్డు ను వెలుగు లోకి తేవడమే తన లక్ష్యమని 12 వార్డు సభ్యులు గడ్డం హేమలత యాదగిరి అన్నారు. ఆదివారం నాడు స్వంత నిధులతో కొనుగోలు చేసిన 11 ఎల్ ఇడి బల్బులను పంచాయతీ సిబ్బంది తొ స్తంభాలకు అమర్చారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న ఎల్ ఈ డి లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం



ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ప్రభుత్వం ఆదేశించిన అవి రావడానికి సమయం పడుతుందని వార్డు సభ్యులు హేమలత యాదగిరి బల్బులను బిగించారు. రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగ...

## భక్తి శ్రద్ధలతో కాముని దహనం మాజీ కౌన్సిలర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పేటలో హోలీ వేడుకలు

**-హోలీ పండుగ గ్రహణం ఎఫెక్ట్ -పురోహితుల సూచనతో ఒక రోజు ముందే కామ దహనం**



**అందోలు, మార్చి02, (ప్రజాజ్యోతి):**
అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు లో అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం కాముని దహన కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో స్థానిక శ్రీ మాణిక్య ప్రభు మందిర్ కూడలి వద్ద ఆదివారం అర్ధరాత్రి వార్డు మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గత కొన్ని దశాబ్దాల కాలంగా ప్రభు మందిర్ కూడలిలో కాముని దహనం జరుపడం ఆనవాయితీగా వస్తోంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కాముడి దహన కార్యక్రమంలో వార్డుకు చెందిన పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొల్ల శరత్ బాబు, బీర్ల శంకర్, ఉలువల సతీష్, వడ్ల నాగభూషణం, ఊస మాణిక్యం, కె. నాగేష్ మాసగౌని, రవి, జోగినాథ్, నాగరాజ్, మల్లేశం, రాంచందర్, ప్రభాకర్, సుధాకర్, శ్రీను, లడ్డు, పురుషోత్తం, మహేష్, అంజి, శివకుమార్, లక్ష్మణ్, సంతోష్, అర్జున్, తదితరులు పాల్గొన్నారు. కాగా కాముని బూడిదకు ప్రత్యేక శక్తులు ఉంటాయని ప్రతీతి. దుష్టశక్తులు దరి చేరకుండా కాపాడే కాముని బూడిదకు ప్రత్యేక విశిష్టత ఉండడంతో పేట వాసులు ఉదయం భారీ సంఖ్యలో కాముడు కాల్చిన ప్రభు మందిరం చౌరస్తా వద్దకు చేరుకొని బూడిద సేకరించి, తమ ఇల్లకు తీసుకు వెళ్లారు.



# డిటిసిపి లేని వెంచర్లలో ప్లాట్లు కొని మోసపోవద్దు వివరాల కొరకు సమీపలి కార్యదర్శులను సంప్రదించవలె

### కంగ్టి పంచాయతీ కార్యదర్శి సుభాష్



**కల్హే ర్ /నారాయణఖేడ్, 2: మార్చి. ట(ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండలాలైన కల్హే ర్. సిర్గాపూర్. నాగ్లగిద్దా.కంగ్టి మండల పరిధిలో కొంతమంది ఫామ్ ప్లాట్ పేరుతో వెంచర్లను ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షిస్తున్నారని, అలాంటి వాటిని నమ్మి మోసపోకూడదని కంగ్టి. పంచాయతీ కార్యదర్శి సుభాష్ సూచించారు. డిటిసిపి అనుమతులు లేని వెంచర్లలో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాట్లు కొనుగోలు చేయరాదని ఆయన హెచ్చరించారు. ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..కంగ్టి మండల పరిధిలో కొత్తగా వెంచర్లు ఏర్పాటు చేయాలనుకునే యాజమాన్యాలు తప్పనిసరిగా డిటిసిపి అనుమతులు పొందాల్సిందేనని తెలిపారు. అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేసి ప్లాట్లు విక్రయించిన పక్షంలో, అలాంటి నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వబడవని స్పష్టం చేశారు.ఫామ్ ప్లాట్ల పేరుతో అంతర్గత రోడ్లు వేసి ప్లాట్లుగా విక్రయిస్తూ ప్రజలను మోసం చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డిటిసిపి అనుమతి పొందిన వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయడం వల్ల బ్యాంకుల నుండి రుణాలు సులభంగా లభిస్తాయని, భవన నిర్మాణ అనుమతులు వేగంగా పొందవచ్చని పేర్కొన్నారు. అంతేకాకుండా కాలనీలో రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు మున్సిపాలిటీ తరఫున అభివృద్ధి చేయబడతాయని వివరించారు.కాబట్టి ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసే ముందు సంబంధిత డిటిసిపి అనుమతులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# భద్రాచలంలో ని శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం యుక్క భక్తుల ఇంటికే తలంబ్రాలు

### బస్ డిపో మేనేజర్ వి వి సుబ్రహ్మణ్యం



**కల్హే ర్. 2. మార్చి.. ట(ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలో నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ప్రతి చిన్న పెద్ద గ్రామం ప్రతి ఒక్కరికి శ్రీరామచంద్రుని యొక్క లంబ్రాలను. అందించడానికి ముందుంటుంది. తెలంగాణ ఆర్టీసీ సంస్థ మార్చి 27న భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల ఇంటి వద్దకే తలంబ్రాలు అందించనున్నట్లు నారాయణఖేడ్ డిపో మేనేజర్ వి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం తెలిపారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆవిష్కరించిన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భక్తులకు మరింత సౌకర్యం కల్పించేందుకు దేవాదాయ శాఖ సహకారంతో భద్రాచలంకు ఆర్టీసీ లాజిస్టిక్స్ సేవలను ప్రారంభించామని తెలిపారు. తలంబ్రాల ప్యాకెట్లు పొందాలనుకునే భక్తులు ఒఒఒ.ఞంతీఒశ్రీశీస్త్రఱరఅఎం.ఒశీ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా లేదా నారాయణఖేడ్ బస్ స్టేషన్‌లోని లాజిస్టిక్స్ కౌంటర్‌లో, అలాగే ఆర్టీసీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌ల ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.ఒక తలంబ్రాల ప్యాకెట్ ధర రూ.151గా నిర్ణయించినట్లు వెల్లడించారు. మరిన్ని వివరాల కోసం 9515755259, 9390298589,, అలాగే ఆర్‌ఎం కార్యాలయం నంబర్ 9154298674 ను సంప్రదించాలని సూచించారు.భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల అనుమతులు

### మల్కాపూర్‌లో విచ్చలవిడిగా నిర్మాణాలపై గ్రామస్తుల ఆగ్రహం



**కొండాపూర్ ప్రజా జ్యోతిః** మండలంలోని ప్రధాన గ్రామపంచాయతీ అయిన మల్కాపూర్‌లో నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారనే ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. గ్రామంలో విచ్చలవిడిగా ఇండ్ల పర్మిషన్లు ఇవ్వడమే కాకుండా బోర్లు కూడా నియంత్రణ లేకుండా వేస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఈ విషయంపై ప్రశ్నించగా, “నాకేం తెలియదు” అంటూ బాధ్యత తప్పించుకోవడం గ్రామస్తుల్లో మరింత అసంతృప్తికి దారితీసింది.అక్షర స్కూల్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న ఓ ఇల్లు రోడ్డు పరిమితులను అతిక్రమించి నిర్మాణం జరుగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రహదారిలోకి ఇల్లు వస్తుందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ, నిర్మాణదారులు మాత్రం తమ వద్ద సరైన అనుమతులు ఉన్నాయని చెబుతూ పనులు కొనసాగిస్తున్నారు.ఈ అంశంపై గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు మండల ఎంపీవోను సంప్రదించినప్పటికీ, తమకు సమాచారం లేదని నిర్లక్ష్య సమాధానం ఇవ్వడం స్థానికుల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.నిబంధనలు పట్టించుకోకుండా జరుగుతున్న నిర్మాణాలపై అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భవిష్యత్తులో రహదారి సమస్యలు, నీటి వనరుల కొరత వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.



# రంగురంగుల సప్తవరణాలతో హోలీ పండుగను నిర్వహించిన యువకులు




**కల్హే ర్. 2.మార్చి ట(ప్రజా జ్యోతి.)ః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. లోని మార్డి.బిబిపేట్ కృష్ణాపూర్ మసన్ పల్లి మహాదేవపల్లి. దేవునిపల్లి. కాముని చెరువు మేట్టికుంట తండా. లలో చతుర్దశి కామ దహనం రాత్రి నిర్వహించి మధ్యాహ్నం చిన్న పిల్లలు వృద్దులు స్త్రీ పురుష వేగం లేకుండా అందరూ ఆ కామ దహనానికి మొక్కుకొని రంగురంగుల రంగులో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు చెప్పుకుంటూ హర్ష ఉల్లాసంగా హోలీ పండుగను నిర్వహించుకున్నారు. కామాదేవుని దయవల్ల అందరూ సుఖశాంతులు ఉండాలని. శీతాకాలం ఎండల వలన ఎవరికి కష్ట నష్టాలు జరగకూడదని ఆ భగవంతుని కోరుకున్నట్టు తెలిపారు.

# సాగులో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలి

### -ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు

**అందోలు, మార్చి02, (ప్రజాజ్యోతి):**వ్యవసాయ సాగులో వస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులు అందిపుచ్చుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు అన్నారు. రాయికోడ్ డివిజన్ ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వట్పల్లి మండల పరిధిలోని దేవునూర్ రైతు వేదికలో మహిళా సంఘాలకు కెపాసిటీ బిల్డింగ్ (సామర్థ్య నిర్మాణం), కూరగాయల సాగు, పండ్ల తోటల పెంపకం గురించి సభ్యులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆత్మ చైర్మన్ కచూర్ రావు మాట్లాడుతూ.. వ్యవసాయ సాగులో వస్తున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం రైతులు అందిపుచ్చుకోవాలని, వ్యవసాయ అధికారుల నుండి అవసరమైన సలహాలు, సూచనలు పొందాలని, తద్వారా రైతులు మేలైన దిగుబడిని సాధించాలని సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫామ్ పంట సాగును ప్రోత్సహిస్తుందని, ఆయిల్ ఫాం పంట సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాంచందర్ రావు, ఏపిఎం చంద్ర శేఖర్, ఆత్మడైరక్టర్ వీరా రెడ్డి, ఏఈఒ ప్రవీణ్, రైతులు నర్సింలు, హలీం, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# మార్చ్ 8 న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ కౌన్సిలర్ దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డికిఆహ్వానం

### ఆలయ కమిటీ భక్తబృందం

**సదాశివపేట ఆంధ్రప్రభ మార్చ్ 1.**

ఈనెల 8వ తేదీ ఆదివారం నాడు శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని భక్త కమిటీ గురు గుల నాగరాజు ఆధ్వర్యంలో ఏడో వార్డ్ కౌన్సిలర్ పాత దొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి నివాస గృహంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ధార్మికోసవాల్లో పాల్గొని తమ వంతు సేవలందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.5. ఫోటో రైట్ అప్. శ్రీ పాంచముఖ ఆంజనేయస్వామి ఆలయ లో పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ భక్త బృందం.

# మునిసిపల్ కార్మికులపై దాడులు చేస్తే తాట తీస్తాం

## – వర్కర్స్ యూనియన్ ప్రాసిడెంట్ కే. నర్సిములు డిమాండ్

**జహీరాబాద్,మార్చ్ 02(ప్రజా జ్యోతి న్యూస్):** పట్టణంలోని మునిసిపల్ కార్మికుల పై దాడులు కు పాల్పడితే తాట తెస్తామని మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కే.నర్సిములు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతరం అయన ప్రసంగిస్తున్న రోజు ఉదయం లేచి పట్టణంలో శు భ్రతా చేస్తూ ఉదయానే ప్రజలకు మంచినీరు అందిస్తూ పట్టణ ప్రజల బాగోగులు చూస్తుంటే వారి పై దాడులు చేయడం సరి అయిన పద్ధతి కాదని అన్నారు. ఆదివారం రోజు ఉదయం వాటర్ లైన్మెన్ పుర నరేష్ కుమార్ వార్డ్ నంబర్ 9 చిన్న హైదరాబాద్ లైన్మెన్ గ విధులు నిర్వహిస్తున్న అయన పై ధరా రాజు అనేవేక్తి లైన్మెన్ కి భూతుమాటలు తిడుతు అయనపై కొట్టా డానికి పై పైకి పోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. నీకు బస్తిలో ఏమైనా ప్రాబ్లమ్ ఉంటే బస్తి కౌన్సిలర్ లకు చెప్పాలని లేకపోతె కమిషనర్ కి ఏఈ కి చెప్పాలి కానీ నేరుగా విధులు నిర్వస్తున్న కార్మికులపై దాడులు చేయడం ఎంతవరకు న్యాయం అన్నారు. అందుకని పోలీస్ స్టేషన్లో కార్మికునికి భూతులు తిట్టి నీకు చంపుతానని భయ బ్రాశీతులకు గురి చేస్తన్నా ధరా రాజు పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. రానున్న రోజులో కార్మికుల పై దాడులకు దిగుతే తాట తీస్తామని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేని పక్షంలో మునిసిపల్ కార్యాలయం ముందు విధులు బహిష్కరించి ధర్నాకు దిగుతామని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కర్యక్రమంలో పాల్గొన్న వారు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# సిఎస్ఐ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్ పర్సన్ రేణుక చిరు. కౌన్సిలర్లకు సన్మానం

**సదాశివపేట ఆంధ్రప్రభ మార్చ్1:**

పట్టణంలోని సీఎస్ఐ చర్చి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరు మరియు కౌన్సిలర్లు అరుణ్ కుమార్, నర్సింలుకు చర్చ్ ఫాస్టర్ గిరి ప్రసాద్ వారి సంఘం సభ్యులు శాలువా పూలదండలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రేణుక చిరు మాట్లాడుతూ సిఎస్ఐ చర్చ్ అభివృద్ధికి అన్ని విధాలుగా తోడ్పడతానని ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండి తన వంతు నిస్వార్థ సేవలు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో , సుధాకర్, ప్రభు, నాగయ్య, శేఖర్, రాజు, సుందర్, ఏసు,రాజు, సామిల్, శంకరయ్య, సత్యం, రాజు, కుమార్, కృష్ణ, శీను, సురేష్, రాజు, స్త్రీల మైత్రి సభ్యులు, సిఎస్ఐ చర్చ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. 3. ఫోటో రైట్ అప్. వైస్ చైర్ పర్సన్ రేణుకా చిరు కౌన్సిలర్లను సన్మానిస్తున్న దృశ్యం.



# 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడిమమత రాజును సన్మానించిన పోల శ్రీనివాస్ మిత్ర బృందం

**సదాశివపేట ఆంధ్రప్రభ మార్చ్ 1.,**

పట్టణంలోని గురునగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (జూరా అంతము – మన పంతము )ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్ వారి మిత్ర బృందం, ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు మరియు ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు నుండి గెలిచినటువంటి వారి సతీమణి శ్రీమతి.పులిమామిడి మమతను కలిసి వారిని శాలువాతో సన్మానించి, హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి సందర్భంగా పోల శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజులలో మీరు ఉన్నత స్థాయికి వెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నామన్నారు ఇట్టి కార్యక్రమంలో వారి మిత్రులు విజయ్ కుమార్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు. 4. ఫోటో రైట్ అప్. పులిమామిడి రాజును సన్మానిస్తున్న పోలా శ్రీనివాస్ మిత్ర బృందం.

# ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం- అడ్డగోలుగా అనుమతులు

## - అనుమతులు ఓచోట అయితే కోత మరోచోట- పర్యావరణాన్ని హతం చేసే వ్యాపారం





**కొండాపూర్ ప్రజా జ్యోతి:**

అటవీ శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో నామమాత్రపు పర్యవేక్షణ కొనసాగిస్తుండటంతో కొందరు అక్రమార్కులు రాత్రివేళలో కలపను తరలిస్తున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా పుట్టగొడుగుల్లా చెట్లు నరికే దళారులు మండల పరిధిలోని ముదిదేవుని పల్లి, మన్నాన్పల్లి, సి కోనాపూర్, గంగారం, గొల్లపల్లి తదితర గ్రామాల్లో అనుమతులు లేకుండానే పర్యావరణాన్ని నశింపజేసే కలప కాటుకు గురవుతుంది. ఫారెస్ట్ అధికారుల నుండి అనుమతులు, లైసెన్స్ లేకుండానే అడ్డగోలుగా ప్రభుత్వ భూములు, పట్టా భూముల్లో వేప,తుమ్మ, నలిమినేరా, చింత చెట్లను నరికి సాయంత్రం సమయంలో లారీలల్లో లోడ్ చేసి రాత్రిపూట అక్రమ కలప రవాణా లారీలలో కొనసాగుతుంది. **అనుమతులు ఒకచోట అయితే కాటు మరోచోట:**సంగారెడ్డి మండల కొత్లాపూర్ శివారులోని భూమిని ఇండస్ట్రియల్ పర్పస్ కోసం టీజీఐఐసీ ద్వారా ప్రభుత్వం కేటాయించగా, రహదారి కోసం అసైన్డ్ భూమిలోని మామిడి, టేకు చెట్లను నరికివేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గతంలో అసైన్డ్ భూమి క్రయవిక్రయాలపై అప్పటి తహసిల్దార్ నోటీసులు జారీ చేసి భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని ఖరేజ్ ఖాతాగా నమోదు చేసినట్లు సమాచారం. అయితే చెట్ల నరికివేతకు అనుమతులు కొట్లాపూర్ శివారు భూమి పేరుతో తీసుకున్నారని, వాస్తవానికి అవి కొండాపూర్ మండల భూమిలోనివని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒక మండలానికి చెందిన భూమిని మరో మండలంగా చూపించి అనుమతులు ఎలా మంజూరు చేశాం అన్నదిపై అధికారుల నిర్లక్ష్యం బయటపడుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ అసైన్డ్ భూములను పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం ఎందుకు:** రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని ఓవైపు సూచిస్తుంటే ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పర్యావరణం నాశనం అవుతుంది. అనుమతులు లేకుండా అడ్డగోలుగా చెట్లను నరికితే చర్యలుండవా ఫారెస్ట్ అధికారుల చేతివాటంతోనే అర్ధరాత్రి కలప రవాణా కొనసాగుతుందా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.**చేయాల్సింది ఇలా...**వాల్టా చట్టం ప్రకారం చెట్లను కొట్టివేయాలంటే అటవీశాఖ అధికారుల అనుమతులు తీసుకోవాలి. ఆన్లైన్తో పాటు ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. ఒక్కో చెట్టును తొలగించేందుకు నిర్ణీత రుసుం చెల్లించాలి. కొట్టేసిన ఒక్క చెట్టు స్థానంలో రెండు మొక్కలను నాటి పెంచాలి. ఒకవేళ పెంచకుంటే వారి నుంచి అనుమతి సమయంలో తీసుకున్న ధరావత్తు సొమ్ముతో అటవీశాఖ అధికారులే మొక్కల్ని పెట్టి వాటి సంరక్షణను చూడాలి. కానీ జిల్లాలో ఈ ప్రక్రియ మొక్కుబడిగా సాగుతోంది. **భవిష్యత్తులో ముప్పు..** కొన్నాళ్లుగా హరితహారం కార్యక్రమంలో భాగంగా లక్షలాది మొక్కల్ని నాటుతున్నామనే ప్రకటనలున్నా.. అందులో వాస్తవంగా పెరుగుతున్నవి 50 శాతం లోపే ఉండటం గమనార్హం. కొన్నాళ్లుగా పెడుతున్నా మొక్కలను కాపాడుతూనే.. కొత్తగా నాటే మొక్కల విషయంలోనూ పటిష్ఠ రక్షణ చర్యల్ని జిల్లాలో తీసుకోవాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. అక్రమ రవాణాపై నిఘాను మరింత పక్కాగా పెంచాలి. ఇకనైనా జిల్లా ఫారెస్ట్ అధికారులు స్పందించి ఈ అక్రమ కలప రవాణాపై, అనుమతులు లేకుండా చెట్లను కాటు వేస్తున్న దళారులపై ఉక్కుపాదం మోపి వారిపై తగు చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని మండల గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

**కొండాపూర్ ప్రజా జ్యోతి ప్రతినిధి శేఖర్:**





# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచినందుకు గణేష్ గడ్డ వరకు పాదయాత్ర

## మొక్కు చెల్లించుకున్న అభిమానిపార్నంది మురళి

**సదాశివపేట ఆంధ్రప్రభ మార్చ్ 1:**

జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గణేష్ గడ్డ వరకు యాత్ర గా వస్తానని అభిమాని పార్నంది మురళి విగ్నేశ్వరుని మొక్కు కున్నారు. స్వామి కృపతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచి చైర్ పర్సన్ గా ముని పల్లి అంజమ్మ. 11. 12వ వార్డు కౌన్సిలర్లుగా గోపి ప్రియాంక పవన్. పులిమామిడిమమత రాజు గెలుపొందడంపై ఆదివారం నాడుచాపలకేరి మహంకాళి అమ్మవారి కి కొబ్బరి కాయ కొట్టి గుడి నుండి నాయొక్క ఇంటి అశీ. 4-2-117. 1111ష్ట్ర వార్డు ధ్వరా శ్రీ మాణిక్ ప్రభు మందిర్, హనుమాన్ గుడి వద్ద కోభారికాయ కొట్టి. దుర్గమ్మ గుడి వద్ద కొబ్బరి కాయ కొట్టి పాద యాత్ర ఒంటరిగా గణేష్ గడ్డ పాదయాత్ర నిర్వహించి 108 కొబ్బెర కాయలు కొట్టిమొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్. గోపిప్రియాంక భర్త వైద్యం పవన్ కుమార్ రుద్రారం విఘ్నేశ్వరుని గుడి మురళిని కలిసి శాలువాతో సన్మానించారు. సందర్భంగా మురళి మాట్లాడుతూ విగ్నేశ్వరుని కృపతోనే సదాశివపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ కౌన్సిలర్లు గెలుపొంది. చైర్పర్సన్ గా మునిపల్లి అంజమ్మ పదవి బాధ్యతలు స్వీకరించడం భగవంతుని కృప అన్నారు. వారిని గెలిపించడంపై పాదయాత్రగా మొక్కు చెల్లించడం జరిగిందన్నారు. నా మొక్కు చెల్లించడానికి సహకరించిన వైద్యం పవన్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. 2. ఫోటో రైట్ అప్. గణేష్ గడ్డ వరకు పాదయాత్ర నిర్వహించిన మురళి అభినందించిన వైద్యం పవన్ కుమార్.

# కొంతాన్ పల్లిలో హోలీ సందర్భంగా పిడిగుద్దుల ఆట



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 02::** శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామంలో హోలీ పండుగ సందర్భంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించే పిడిగుద్దుల ఆట ఈసారి కూడా ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ సాంప్రదాయ క్రీడను ఆనందోత్సాహాలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం హోలీ పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ ఆచార వ్యవహారాల ప్రకారం పిడిగుద్దుల ఆటను ప్రత్యేకంగా నిర్వహించడం కొంతాన్ పల్లి గ్రామానికి ప్రత్యేకతగా నిలిచింది. యువకులు సంప్రదాయ నియమాలు పాటిస్తూ పరస్పరం పిడిగుద్దులు ఆడగా, గ్రామ పెద్దలు పర్యవేక్షణ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. హోలీ పండుగ సందర్భంగా గ్రామమంతా రంగుల హరివిల్లుగా మారింది. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ రంగులు చల్లుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు కోరుతూ ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విజయ వెంకట్రాంరెడ్డి తో పాటు నాయకులు గ్రామస్తులు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



**సిర్గాపూర్ మార్చ్ 02(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని సుల్తానా బాద్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులే గురువులై గురుతర బాధ్యతతో పరిపాలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి అంకితభావంతో కష్ట పడి చదువుకుని, ఉన్నతమైన స్థాయికి చేరిన నేడే, చదువులు నేర్పిన గురువుల రుణం తీర్చు కున్న వాళ్ళు అవుతారు. ఆ విధంగా అందరూ ప్రతి రోజు విధిగా పాఠశాలకు హాజరై, చదువు నేర్చుకోవాలని సూచన చేశారు. ఇందులో విద్యార్థులు వివిధ అధికారులుగా విధులు నిర్వర్తించారు డిఈవోగా జోయా, ఎంఈవోగా హర్ష వర్ధన్, ప్రధానోపాధ్యాయులుగా సాయి చరణ్, ఉపాధ్యాయులుగా రాణి, అమృత, భాగ్య, కృష్ణవేణిరమా దేవి, విఠల్, లక్ష్మణ్, అనుజ్, కృష్ణ, పవన్, నరేష్ లు పాల్గొన్నారు.

# మై భారత్ యువ భారత్ యువ జ్యోతి జిల్లాస్థాయి క్రీడల పోటీలు

**-చైతన్యం కోసం గ్రామీణ యువతకు క్రీడల అవగాహన**

**- యువభారత్ మై భారత్ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి,,, పాటలతో ఆనందం ఆరోగ్యం ఆడాలి ఆరోగ్యంగా ఉండాలి**

**- జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగమణి**

**-వాలీబాల్ బాలికల కబడ్డీ 400, 200, 100, మీటర్ల పరుగు పందాలు పూర్తి**






**ప్రజా జ్యోతి రామాయంపేట మార్చి 2::** కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట మై భారత్ యువ భారత్ రామాయంపేట యువజ్యోతి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మెదక్ జిల్లా యువజన క్రీడల టోర్నమెంట్ లో వాలీబాల్ బాలుర కబడ్డీ బాలికల 400 మీటర్లు 200 మీటర్ల 100 మీటర్ల బాలికల పరుగు పందాలు పూర్తి చేయడం జరిగిందని రామాయంపేట యువజ్యోతి కోఆర్డినేటర్ క్రీడల నిర్వహకుడు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిద్దిపేట కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వాలీబాల్ పోటీలను ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు మరియు చైతన్యం కోసం క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు .ప్రతి ఒక్కరూ ఈ సంస్థతో అనుసంధానం చేసుకోవాలని దానివల్ల యువజనులకు ఈ కార్యక్రమాల పంపించడం జరుగుతుందన్నారు. మై భారత్ యువ భారత్ యాప్ లోడ్ చేసుకుంటే అనేక లాభాలు యువతకు ప్రత్యేక కార్యక్రమాలు రాష్ట్ర జాతీయ స్థాయికి క్రీడల్లో మరి ఇతర కార్యక్రమాల్లో తీసుకుపోవడం జరుగుతుందన్నారు. అవగాహన కలిగించడం కోసం యువత ముందుకు రావాలని ఆయన కోరారు అంతకుముందు క్రీడా కార్యక్రమాలను జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమణి ప్రారంభించి మాట్లాడుతూ ఆటలు ఆడితే ఆరోగ్యం ఆనందం మనోవికాసం కలుగుతాయని విద్యార్థులు అందరూ క్రీడలు ఆడాలని ఆమె కోరారు. ఈ క్రీడా పోటీలలో 10 వాలీబాల్ బాలుర జట్లు 8 కబడ్డీ బాలిక జట్లు పాల్గొన్నారు .నేడు ఫుట్బాల్ మరియు షటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మైభాగ్యభారత్ ప్రోగ్రాం అధికారి కిరణ్ కుమార్ పాల్గొన్నారు 400 మీటర్ల బాలుర రన్నింగ్ పోటీ 100, రెండు వందల, వందల మీటర్ల పరుగు పందాలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు.

# రేణుక ఎల్లమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరించిన డిఎస్పి




**జహీరాబాద్ మార్చి 02 (ప్రజా జ్యోతి న్యూస్):** ఝరాసంగం మండలం పరిధిలోని కుప్పా నగర్ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల పోస్టర్‌ను జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ ఆవిష్క రించారు. మార్చి 04, 06, 08 తేదీలలో జరిగే ఈ జాతర ఉత్సవాల సందర్భంగా నిర్వ హించిన కార్యక్రమంలో డిఎస్పిని ఉత్సవ కమిటీ సభ్యులు మాణిక్ పాటిల్, వెంకటేశం ఘనంగా సన్మానించి, జాతరకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ... ఆధునిక కాలంలో కూడా నాటక ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. యువత ఫోన్లకు మాత్రమే పరిమితం కాకుండా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తమలోని కళా ప్రతిభను వెలికితీయాలని సూచించారు.లి **జాతర కార్యక్రమ వివరాలు.-** మార్చి 04 (బుధవారం) అమ్మవారికి అభిషేకం, సాయంత్రం బోనాలు, ఎల్లమ్మ నాటకం -- భాగం 1, మార్చి 06 (శుక్రవారం) నిత్య పూజలు, సాయంత్రం ఎడ్లబండ్ల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, ఎల్లమ్మ నాటకం -- భాగం 2, మార్చి 08 (ఆదివారం) ప్రత్యేక పూజలు, ఎల్లమ్మ జీవిత చరిత్ర నాటకం -- భాగం 3 (ముగింపు) గత 32 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ జాతర ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామ పెద్దలు, గ్రామస్తులు ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు.

# ఘనంగా హోలీ సంబరాలు





**కొల్చారం( ప్రజాజ్యోతి ) మార్చి 02:** శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక.. అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసే వేడుక ఈ రంగుల హోలీ పండుగ.. ప్రజల జీవితాలను సప్తవర్ణ శోభితం చేయాలని ఆకాంక్షిస్తూ.. సర్పంచ్ దేవన్న గారి శేఖర్, మాజీ సర్పంచ్ రాజగౌడ్, ఉప సర్పంచ్ కొరంపల్లి రాణి గోపి లు ప్రజలందరికి హోలీ శు భాకాంక్షలు తెలిపారు. సోమవారం మండల కేంద్రం కొల్చారం తో పాటు వివిధ గ్రామాలలో చిన్న పెద్ద తార తమ్యం లేకుండా యువత ఒకరి నొకరు రంగులు చల్లు కుంటూ సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శీతాకాలం ముగిసి ప్రకృతి రంగు రంగుల పూలతో కళకళలాడే వసంత రుతువు ప్రారంభానికి సంకేతంగా ఈ హోలీ పండుగ సామాజిక ఐక్యతకు నిదర్శనమన్నారు. ముఖ్యంగా ఈ హోలీ పండుగను సామాజిక ఐక్యతకు నిదర్శనంగా భావిస్తారు. కుల మత, వర్గ భేదాలు లేకుండా ఆనందంతో ఒకరికొకరు రంగులు పూసుకుంటూ ఉల్లాసంగా ఈ పండుగను జరుపుకున్నారు. నాటి నుంచే హోలికా దహనం దీని ద్వారా చెడు, అహంకారం, అసూయ వంటి దుష్ప్రవర్తనలు దహించ బడతాయని పేర్కొన్నారు. హోలికా దహనం తర్వాత ఆ బూడిదను పవిత్రంగా భావించి నుదుటి మీద తిలకంగా ధరించుకుంటారు. మరుసటి రోజైనా రంగులతో ఒకరిపై ఒకరు చల్లుకుంటూ హర్షోత్సాహాలతో హోలీ జరుపుకున్నారు. ఈ సంబరాలలో రామకృష్ణ గౌడ్, బాల్ రాజ్, మహేశ్వర్ రెడ్డి, ప్రశాంత్, అక్రమ్, వార్డు సభ్యులు కృష్ణ, శ్రీనివాస్, శ్రీధర్, మనోహర్, అశోక్ గౌడ్, యాదగిరి, దుర్గ ప్రసాద్, నాగరాజు, కుమ్మరినాగరాజు, శ్రీశైలం, సంతోష్, శివ, రామకృష్ణ, అంజనేయులు, సోహె ల్, తదితరులు ఉన్నారు.

